# జానకీరాముల ప్రణయగాథ

ఇంట్లో పనిమనిషితో కలసి కొంచెం చేదోడు వాదోడు పనులు చేస్తోంది. అప్పుడే భోజనం ముగించి వాకిట్లో యూకలిప్టస్ తోటలో చేర వచ్చింది జానకి. ఆకాశం నిర్మలంగా ఉంది. అప్పుడే మబ్బులలోను తారకల అక్కడక్కడ ఒకటొక్కటి పొడచూపుతున్నాయి. చల్లని పిల్ల గాలులకు జానకి ముంగురులు నుదుటిపై నాట్యంచేస్తున్నాయి. ప్రశాంతమైన సాయం కాలం. ఆహ్లాదకరమైన సన్నివేశం. నిర్మల ప్రకృతిని చూస్తుంటే తను గడచిన నాటి కళ్ళ సాంసారిక జీవితంలో మెరుపులాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జ్ఞాపకానికి వస్తున్నాయి. ఒంటరిగా తన జీవితం ఏ చీకూ చింతా లేకుండా నిర్మలనదీగమనంలా సాగింది.

"అమ్మగారూ! అబ్బాయిగారింకా రాలేదండీ", పనిమనిషి రాజమ్మ చీర కొంగుకు చేతులు తుడుచుకుంటూ అన్నది.

"జానకి రాజమ్మా! నువ్వెళ్ళు! పాపం యింట్లో పిల్లలు ఎదురుచూస్తుంటారు. కుమార్ ఫ్యాక్టరీ కొత్తలో మీటింగు ఉందట. అందుకే ఆలస్యమౌతుంది." రాజమ్మ యింటిదారి పట్టింది.

కుమార్ బి. యస్సి. ఆనర్సు చదువుకున్నాడు. పెద్దబ్బాయి రఘు రాంపూర్ యింజనీరుగా పనిచేస్తున్నాడు. "వాడొకడు కంటికి అక్కడుండిపోయాడు. ఏమిటో యీ రోజుల్లో ఎక్కడ చూసినా ప్రేమ, పెళ్ళి మాటలే. అదే యిదే అంటారు గానీ, నిజంగా మనోజ్ఞ జ్ఞాపకాలలో అది ఎక్కడా కనిపించదు" అని కొన్నాళ్ళ క్రితం అనుకున్న జానకి, రఘు తలంపు రాగానే.

*　　*　　*

అప్పటికి జానకి సుమారు పదహారేళ్ళ. బి.ఏ. చదువుతుంది. తెల్లని శరీరచ్ఛాయ, పొందిక చేరిన కాటుక కళ్ళు, చక్కని ముక్కు సొంపు, నల్లని కురులు, సన్నగా పొడవైన కొంచెం జడలు నడుము క్రిందుగా పిరుదలపై జీరాడుతూ, స్నిగ్ధమైన నవ్వు మనసుకి నచ్చేలా మెరిసే కళ్ళు ముద్దులొలికే మోము. కాలేజీ నాటనుంచే జానకిని చూసి, సంస్కారవంతులైన అనేకమంది ఆశపడ్డారు,

కాలేజీ యూనివర్సిటీలనుంచి కొత్తకొత్త కాంతులు కాంతూ.

ఒకనాడు......

రాముడు కాలేజీ బయటికి రాగానే కాలం కొడ్తూ వెనుక దగ్గర తమ్ముణ్ణి పోనిస్తున్నాడు. ఎదురింటమ్మాయి కూడా కాలేజీ బయటికి రాగా ఆ పరిచయం వల్ల కొంచెం పెరిగింది. చూసింది. అతడు యిద్దరికి తనతోటి


## వరదరాజులు

ఆ అమ్మాయి కొంచెం ప్రత్యేకంగా చూసుకుంది. అతను లోపల కొత్త కొత్త అనుభూతి పొందాడు. ఆ అమ్మాయి దరదాకా వచ్చి వెళ్ళిపోయింది.

ఆ అమ్మాయి పేరే జానకి. ఆ అబ్బాయి పేరు రాముడు. నిప్పుమీద ఉప్పులా ఎప్పుడూ చిటపటలాడుతుండే దా అమ్మాయి, ఆ అబ్బాయిని చూస్తే. ఆ అమ్మాయి అలా ఉంటుంటే నిప్పు పుట్టింది. నిరంతరం సంతోషంగా గెంతుకుంటూ ఆ అబ్బాయి. ఆమె మునుముందు చూస్తే అతనిలో పరదా. అతని నిష్కపటమైన చూపు ఆమెకు కొంత బలం మరీ ఎక్కువై పోయింది.

జానకి సన్నంగా, తెల్లగా ఉంటుంది. రాముడు పొడుగ్గా నల్లగా, అందంగా ఉంటాడు. జానకి బి.యస్సి. ఫస్ట్ ఇయర్, రాముడు ఫైనల్ ఇయర్. ఆమె స్త్రీ, అతను పురుషుడు. అంతే సాన్నిహిత్యానికి కారణం.

అతను ఆమెను అనుసరించాడు. కాలేజ్ గేటు దాటింది తర్వాత ఆ అమ్మాయి, ఎదురుగా వస్తున్న అబ్బాయిమీద పడబోయి కాలు జారి అటుపైన తొక్కిపోయిన అరటిపండు తొక్క మీద జారి పడబోయింది. నిలవరించుకున్నదాన్ని ఆ అబ్బాయి చప్పున పట్టుకుని పడిపోకుండా కాపాడాడు. కొత్తగా పూర్తిగా తెలియకుండా నిలబడి



# ★ జానకిరాముల ప్రణయగాథ ★

వచ్చేస్తున్నాడు. ఆ అమ్మాయి మొహం మాడిన రొట్టెలా ఐపోయింది. అప్పుడే సెడుకాలువలో జలకమాడివస్తున్న వరహావతారం అతని సంతోషాని కోర్లేక ఒక్కసారి ఒళ్లు విదలించింది. ఇంకేముంది టకప్ చేసిన అతని తెల్ల చొక్కా, లాగూ, ముక్కూ, మొహమూ అంతా నక్షత్రాల్లా మెరసి పోతున్నాయ్. ఆ చుక్కల రేడు వేషంచూసి ఆ అమ్మాయి ఫక్కున నవ్వేసింది. అతనికి నవ్వాలో, ఏడవాలో తెలియు లేదు. దుమ్ము కొట్టుకుపోయిన కాళ్లూ, చేతులూ కడుక్కుంటుకు ఆమె, వేషం మార్చుకోడానికి అతను యింటిదారి పట్టారు.

అతను తొందర తొందరగా మళ్లీ డ్రస్సు వేసుకొని వచ్చేసరికి, ఆమె కూడ బస్ స్టాండ్‌లో ఉంది, గానీ బస్ అయిదు నిమిషాలక్రితమే వెళ్లిపోయింది. మరే బస్సులు కూడా లేవు. మరో పదినిముషాలే ఉంది కాలేజీకి. రిక్షామీద పోతే కనీసం పాతిక నిముషాలు పడుతుంది. ఫస్ట్ పీరియడ్ యింగ్లీష్ పాయుత్రి ఉంది. ఎలాగైనా హాజరు కావాలి. టాక్సీలుకూడ కనపడ్డం లేదు. ఎలా చెప్పాల్మ అనుకొంటున్నాడు. సమయానికి ప్రక్కనుండో టాక్సీ దూసుక పోతుంటే ఆపి అందులో ఎక్కబోయేసరికి ఆ అమ్మాయి ప్రత్యక్షమైంది. అసలు ముందా అమ్మాయే టాక్సీని కేకేసింది. అయినా అతనే ముందుటెంగు రంగాలా తిష్ట వేశాడు. పాపం! ఆ అమ్మాయి పోనీ పరోపకారం అనుకొందేమో మరేపేచీ పెట్టకుండా కూర్చుంది. అతను మనసులో నవ్వుకున్నాడు. హుఁ! మనమంటే ఏమిటను కుందో అనుకొని చిన్న ఫోజు విసిరాడు. ఆ అమ్మాయి బుద్ధిగా కూర్చుంది.

ట్యూన్ చేసిన రేడియోలా ఎప్పుడూ వాగే రామానికి పట్టుమని పదినిముషాలు నోరుకట్టుకొని ఉండటమంటే అసాధ్యం. అందులోనూ మిఠాయి పొట్లంలా ప్రక్కన కూర్చున్న అమ్మాయిని చూస్తుంటే నోరు కట్టుకోలేక పోయాడా అబ్బాయి. ఆ అమ్మాయి ముఖారవిందములోని అందమును గ్రోలుతూ లొట్టలేస్తున్నాడు.


“మీ పేరు?” అతనికి తెలియక కాదు. అయినా అడిగేడు. ఆ అమ్మాయి చురచుర చూసి ఊరుకొంది.

ఆ అబ్బాయి దరహాసంచేస్తూ తల బయటకు పెట్టి ప్రకృతిని తిలకిస్తున్నాడు. అతని చేష్టలకి ఆమె ఒళ్లు మండిపోతుంది.

టాక్సీ సగందూరం తెచ్చి జంక్షన్ దగ్గర ఆపి “టీ తాగి రెండు నిమిషాల్లో వస్తా సార్” అంటూ కేంటీన్‌వైపెళ్ళిపోయాడు డ్రైవర్. ‘హరి! విడి తస్సాదియ్యా! ఇప్పటికే ఓటయిపోయిం దంటుంటే యింకా లేట్ చేస్తాడేం.’ విసుక్కున్నాడతను.

అంతలోకే ఎక్కణ్ణుంచి కొట్టుకొచ్చాడో ఓ కుర్రాడు, సజ్జలో పూలు పెట్టుకొని “సార్, సార్! చేమంతి పూలు డజను బేడ సార్! రెండు డజను వేసేదా సార్!” అన్నాడు. “ఛో! ఛో! నా కెందుకురా పూలు,” అన్నాడు రామం. ఆకుర్రాడుత్సాహంతో “మీ కొద్దుసార్! అమ్మగారికి తీసుకోండి సార్!” అన్నాడు.

“ఓరి యీడియట్, నీకెంత ధైర్యంరా! అమ్మగార్ని చేసేశావ్ ఒక్కసారి” అనుకొని ఆ అమ్మాయివైపోకసారి చూసి, అంతమాటనేసినందుకు ఒక అణా దానం చేసేద్దామనుకున్నాడు. తీరా పాంటు జేబులో చేయిపెట్టేసరికి గుండె చల్లగా ఐపోయి, మెల్లగా గామకీర్తనలు మొదలెట్టాడు. పాటు మార్చినప్పుడు డబ్బులు మార్చాలని జ్ఞాపకమే లేదు. ‘మైగాడ్ ఎలా యిప్పుడు? టాక్సీ వాడికేం చెప్పను’ అనుకొని వీలైనంతవరకూ తెల్లమొఖం వేసినట్లు బయటవారు గుర్తించకుండా ప్రయత్నించాడు. “ఏం సార్! యివ్వనా” అన్నాడా పూలవాలా. వాడిగోల ఎలాగైనా వదిలించుకొందామని “సంపంగి ఉంటే యివ్వరా” అన్నాడు బుట్టలో అవి లేకపోటంచూసి, వాడు ముఖం చిన్నబుచ్చుకొని “లేవుసార్” అంటుంటే డ్రైవర వచ్చిటాక్సీ నడిపేశాడు.



టాక్సీ కొంతదూరం పోయాక స్టాప్ చేయించి, ఒక స్నేహితుణ్ణి కలుసుకొని యిప్పుడే వస్తానంటూ ప్రక్క సందులోకి దూరాడు రామం. అదే వెళ్ళటం. అయిదు, పది నిముషాలైనా రాలేదు. జానకి డ్రైవర్ తో పొమ్మని చెప్పిం చేటతడు ఆఅబ్బాయిగురించి ఆగాడు. దాంతో జానకికి కోపంవచ్చి డబ్బు చెల్లించి చకచకా నడిచిపోయింది.

ఇన్ని చిలిపిపనులు చేస్తున్న ఆ అబ్బాయి తన్ని ఏడిపించేందుకే టాక్సీని మధ్యలో దింపించాడని అనుకొని అతని అంతు కనుక్కోవాలనుకొందా బుల్లెమ్మ. అతని చేష్టలు మాత్రం రోజురోజుకూ మితిమీరుతున్నయ్. స్వయంగా బుద్ధిచెప్పాలనుకొంది.

ఒకసారి జానకి టీపార్టీ కని తన స్నేహితురాళ్ళందరనూ ఆహ్వానించింది. అందరూ కలసి ఆనందంగా చిందులేస్తున్న సమయానికి ఎదురింటి అబ్బాయి అప్పుడే ఎక్కణ్ణుంచో వస్తూ దర్శనమిచ్చాడు. ఎలాగైనా అతన్ని అవమానపరచా లనుకుంది జానకి. అనుకోవటమే తడవుగా అతన్ని ఆహ్వానించింది. రామం సంతోషంతో ఉప్పొంగి పోయాడు. గదిలోకి వస్తూ వస్తూ అరటి పండు తొక్క మీద కాలేసి వెల్లకిలా పడ్డాడు రామం. తన పని నెరవేరినందుకు హాయిగా నవ్వుకొంది జానకి. అందరూ గొల్లుమన్నారు, గాని వాళ్ళెంతో సేపు ఆనందించలేకపోయారు. అనుకొన్న దానికంటే చాల పెద్ద దెబ్బ తగిలింది రామానికి. ఏదో సరదాకి ఏడిపిద్దామనుకొంది గాని యింతదూరం వస్తుందనుకోని జానకి అతని తలపై దెబ్బచూసి చాల గాబరాపడింది. ఎంతగానో తనని తానే నిందించుకొంది. ఎలాగైతేనేం ఆస్పత్రిలో చేర్పించింది. అతన్ని జాగ్రత్తగా చూసే బాధ్యతంతా తనే తీసుకోవలసి వచ్చింది జానకికి. అతనిపై ఉన్న కోపం పోయి ఎంతో జాలి కలిగింది. ఇంకొద్ది రోజులకు స్నేహంగా మారింది. ఆ గాయం నానాటికీ తగ్గిపోతున్నా, అతనితో స్నేహం రోజు రోజుకీ పెరిగిపోయింది. ఆ స్నేహం కొన్నాళ్ళకు ప్రేమగా మారటంలో వింతేమీ లేదు. దాని ఫలితమే పెళ్ళి. 'లవ్ మారేజ్,' అయినందుకు యిరుపక్షాలవారి తల్లిదండ్రులు అంగీకరించటం చెప్పుకోవల్సిన విషయం. అంతా చాల స్వల్ప వ్యవధిలోనే.

గత చరిత్రను తలచుకొని జానకి చిన్నగా నవ్వుకొంది.

"నెన్నెల్లా! వంటరిగా కూర్చొని, విలాసంగా నీలో నువ్వే నవ్వుకోకపోతే ఆ మనోహరఘట్టమేదో నాక్కూడా కొంచెం వినిపించరాదూ!" ఏభయ్యో పడిలో అడుగిడబోతున్న రామం భార్య నడిగేడు చిరునవ్వుతో, అప్పుడే ఎక్కణ్ణుంచో వస్తూ.

"అన్నానికి లేవండి" అంటూ యింట్లోకి దారితీసింది జానకి కొంచెం సిగ్గుపడుతూ. ★


పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం

ఆరోగ్యానికి
బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్.
మదరాసు-17

అసాధారణ చికిత్స
ఆశలు వదలుకొన్న కుష్ఠరోగులకు ఆరు వారాల అసాధారణచికిత్స ఆశలు రేకెత్తించును. మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.
వెంటనే వంపా తీసికోండి:
అశోక్ స్కిన్ క్లినిక్
1/200, టంకసాల వీధి,
(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.
శని, ఆదివారాల్లో మాత్రం పనిచేయును

మగువలకు
ఒక మాట!

అయిదుయేండ్లయినా అరువది యేండ్లయినా మీవెండ్రుకలు నల్లగా, ఒత్తుగా నిగనిగలాడుచుండగలవు. ఏవయసులోనైనా వెండ్రుకలు రాలకుండుటకు, నెరియకుండుటకు ఒకేఒక సాధనం-కేశవర్ధని, అందుచేత నేటినుండే "కేశవర్ధని" వాడుటకు మొదలుపెట్టండి.

కేశవర్ధని షాంపూ
వెండ్రుకలను శుభ్రముగా, సువాసనగా నుంచును.
అంజన్ (కాటుక)
కంటికి కాంతి, చలువ, అందము యిచ్చును.
కేశవర్ధని ప్రాడక్టున్
క్రాస్‌కట్ రోడ్ : : కోయంబత్తూరు